విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

ప్రజా ఉద్యమాలకు మద్దతు తెలపండి : సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర - పాయకరావుపేట : ప్రజా సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న సిపిఐ పార్టీకి మద్దతు తెలిపి, విరాళాలు ఇచ్చి సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ కోరారు. సిపిఐ పార్టీ విరాళాల సేకరణ కార్యక్రమం పాయకరావుపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమం మొదలుకొని బడుగు, బలహీనవర్గాల, పేద, మధ్య తరగతి ప్రజానీకం కోసం సిపిఐ పార్టీ పోరాటాలు చేస్తున్న విషయం అందరికి తెలిసిందే అన్నారు. నిత్యం పోరాటాలతో దేశంలో సామాజిక, సాంస్కృతిక రంగాల్లో మార్పు కోసం మార్గం చూపుతూ ముందుకు సాగిపోతున్నామన్నారు. సమాజాన్ని వేల ఏళ్లుగా పట్టిపీడుస్తున్న అంటరానితనం, కులం, మతం వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం నింపుతూ బాల్యవివాహాలు, సతీ సహగమనం వంటి అనేక దురాచారాలకు నిర్మూలించడంలో సిపిఐ పార్టీ క్రియాశీలకంగా వ్యవహరించిందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నాటి నుండి దేశం తిరోగమనం దిశగా సాగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు కేంద్రం కంకణం కట్టుకుందని విమర్శించారు. కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేసేలా చట్టాల్లో మార్పులు చేస్తూ లేబర్ కోడ్ లను రూపొందించిందని విమర్శించారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల హద్దు లేకుండా పోయిందని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయింపులు లేవన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు భద్రత లేకుండా పోయిందని బాలేపల్లి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురు బాబు, బందుల సుబ్బలక్ష్మి, మండల కార్యదర్శి వెలుగుల అర్జున్ రావు, ఎలిపే సత్యవతి, ఎరిపిల్లి రమణమ్మ, దార్ల సూర్య ప్రకాష్, చొక్కా వీరబ్బాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర సమస్యలు పరిష్కరించండి

ముఖ్యమంత్రిని కోరిన శివశంకర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : వెను కబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఉత్తరాంధ్ర చైతన్య వేదిక కన్వీనర్ ఎస్ ఎస్ శివ శంకర్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కోరారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సోమవారం మధ్యా హ్నాం ముఖ్య మంత్రిని శివ శంకర్ కలిసి ఉత్తరాంధ్ర సమ స్యలపై చర్చించారు. ఉత్త రాంధ్రను సస్య శ్యామలం చేసే సుజల స్రవంతి ప్రాజె క్టును పూర్తి చెయ్యాలని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి అంశాలు ఎన్నికల మానిఫెస్టోలో చేర్చాలని కోరారు.

వైకాపా గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - అనంతగిరి : రాబోవు అసెంబ్లీ ఎన్నికలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు గ్రామస్థాయి నుంచి కష్టపడాలని నియోజకవర్గ ఇన్చార్జ్ రేగం మత్యలింగం పిలుపునిచ్చారు సోమవారం నాడు మండలంలో కోనాపురం పంచాయతీ పరిధిలోగల కరాయిగూడగ్రామం నుంచి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా గ్రామవ యలో ఉన్న ఒలేక్ గ్రామ దేవతను సందర్శించి గ్రామస్తులతో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామం మొత్తం తిరిగి గ్రామస్తులతో మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసి మనము అభివృద్ధిని పొందుదామని అలాగే సంక్షేమ పథకాలు కూడా ప్రతి ఒక్కరూ పొందుతారని తెలిపారు దీనికిగాను గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్క వైకాపా కార్యకర్త కష్టపడి ప్రతి ఒక్క ఓటు వైకాపా కు వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా మరల చూడాలని ఆకాంక్షించారు గ్రామస్థాయి కార్యకర్త ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయించి జగనన్న ముఖ్యమంత్రి గా చేసే విధంగా ప్రయత్నాలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల పరిషత్ అధ్యక్షురాలు నిలవేణి మాట్లాడుతూ జగనన్న నిరుపేదలకు అన్ని వర్గాల వారికి అనేక పథకాలు అందించారని రాబోయే కాలంలో మరిన్ని పథకాలు అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా మరల జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుబాయ్ అప్పలమ్మ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి హుకుంపేట బొర్రా ఎంపిటిసి అరుణ నవీన్ అనంతగిరి మండల వైకాపా పార్టీ అధ్యక్షులు స్వామి ఈశ్వరరావు వైకాపా నాయకులు గుభాయ్ రఘునాథ్ సచివాలయ కన్వీనర్ గుభాయ్ డుంబు డానియల్ డుంబ్రిగూడ హుకుంపేట అరకు వైకాపా నాయకులు పాల్గొన్నారు

'జగనన్నకు చెబుదాం'కు 277 వినతులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లిజగనన్నకు చెబుదాంలి కు వచ్చిన వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతిని ఆయన గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం సోమవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, జివిఎంసి, పోలీస్ శాఖల అధికారులతో కలిసి అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఆర్వో కె.మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ, పోలీసు, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఏయూ విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం తరపున దేశ రాజధానిలో గణతంత్ర దినత్సోవంలో పాల్గొన్న ఏయూ జాతీయ సేవా పథకం విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమాలలో ఏయూ తరపున ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఎస్. కళ్యాణి(ఎం.ఆర్ కళాశాల), కె. కేదార్శ్రీ (సెయింట్ జోసఫ్ కళాశాల)లు పాల్గొన్నారు. దేశ ప్రధాని, రాష్ట్రపతిల వద్ద తమ సాంస్కృతిక కళా ప్రతిభను ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. అదే విధంగా జనవరి 26న జరిగిన కవాతులో ఎన్ఎస్ఎస్ తరపున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రత్యేకంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, ఓఎస్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గొన్న కళాశాలలో 'సనాత ధర్మం' సెల్ స్థాపన

విశాలాంధ్ర - పరవాడ : 85వ వార్డు పరిధి గొన్నవానిపాలెం గొన్న కళాశాలలో సోమవారం "సనాత ధర్మం" సెల్ స్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు సెల్ స్థాపన ముఖ్య ఉద్దేశ్యం వివరించారు. విద్యార్థులలో నైతిక, మానవీయ విలువలను పెంపొందించడం, పురాణాలు, ఇతిహాసాలు, భారతమాత సంస్కృతి, సంప్రదాయాల గురించి వారికి అవగాహన కల్పించడానికి "సనాత ధర్మం" అనే సెల్‌ను స్థాపించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాసాల యాజమాన్యం రీ - ప్రోగ్రాం యువర్ బ్రెయిన్ విత్ సుషున్న క్రియ యోగ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగాసనాలు, యోగ ముద్రల గురించి వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎస్.ఎస్ మూర్తి, విభాగ అధిపతులు, ఆచార్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పివిటిజిల గ్రామాలకు మహర్దశ..

విశాలాంధ్ర - రంపచోడవరం : రంపచోడవరం ఐటిడిఎ పరిధిలో ఏడు మండలాల్లో కొండరెడ్డి పీవీటిజీ ల గ్రామాలకు కరెంట్ సౌకర్యం ఏర్పాటు చేయటం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఎ సూరజ్ గనోరే పేర్కొన్నారు. ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా ఏజెన్సీ లోని పీవీటిజీ లు నివసిస్తున్న గ్రామాలకు 14.96 కోట్ల వ్యయంతో కరెంట్ సౌకర్యం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. రంపచోడవరం 45 గ్రామాలకు 45 కుటుంబాలకు అడ్డతీగల మండలంలో 40 గ్రామాల్లో 253 కుటుంబాలకు గంగవరం మండలం 12 గ్రామాలకు 57 కుటుంబాలకు దేవీపట్నం 14గ్రామాల్లో 48 కుటుంబాలకు మారేడుమిల్లి 67గ్రామాలకు 394 కుటుంబాలకు రాజావ్మంగి 47గ్రామాలకు 253 కుటుంబాలకు వై రామవరం 87 గ్రామాలకు 1269కుటుంబాలకు కరెంట్ సౌకర్యం తో పాటు మీటర్లు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు ఏడు మండలాల్లో 314 గ్రామాలకు 3229 కుటుంబాలకు 144 ట్రాన్స్ఫార్మర్లు 189 కిమీ 3800 కరెంట్ స్తంబాలు ఫిబ్రవరి చివరి నాటికి కరెంట్ మీటర్లు ఏర్పాటు చేయటం జసరుగుతుందని ఆయన తెలిపారు. ఏపిఈపిడి సిఎల్ ఎక్సక్యూటివ్ ఇంజనీర్ ఎం డి యుషఫ్ ద్వారా ఏర్పాటు చేయటం జరుగుతుంది అన్నారు.

తహశీల్దార్ మృతికి సంతాపం వ్యక్తం చేసిన కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాఖ రూరల్ మండలం తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ, బదిలీపై రిలీవ్ అయిన సనపల రమణయ్య మృతి పట్ల జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దార్ రమణయ్య హత్యకు గురికావడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిదన్నారు. దోషులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, సంతాపాన్ని ప్రకటిస్తూ రమణయ్య ఆత్మకు శాంతి కలగాలని జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మాయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, జివిఎంసి, పోలీస్ శాఖాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పండిట్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్‌ను ఎల్ఐపీ టీం సందర్శన

విశాలాంధ్ర - భీమిలి : ఈరోజు పండిట్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ భీమునిపట్నం ఎల్ఐపి జిల్లా టీం విజిట్స్ చేయడం జరిగింది. టీమ్ అధ్యక్షులుగా ఉన్న సుధాకర్ మరియు జి.రవికుమార్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఆరవ తరగతి సామాన్య శాస్త్రం పాఠం శ్రీమతి లక్ష్మణ కుమారి గారు మ్యాగ్నెటిక్స్ అనే అంశంపై ప్రాక్టికల్ పీరియడ్ చెప్పడం జరిగింది. ఆ పాఠాన్ని శ్రీ రవి కుమార్ మరియు డైట్ ప్రిన్సిపల్ సుధాకర్ గారూ అబ్జర్వ్ చేసి విద్యార్థులను ఆ పాఠంపై ప్రశ్నలు అడిగి ఎంతవరకు అర్థమైందో తెలుసు కోవడం జరిగింది పాఠశాల పనితీరును మరియు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది.పాఠశాల పనితీరు మరియు సిబ్బంది పనితీరు బాగుందని హెచ్ఎం మరియు ఉపాధ్యాయ సిబ్బందిని ప్రశంసించడం జరిగింది.

స్పందనకు 53 ధరఖాస్తులు

విశాలాంధ్ర - రంపచోడవరం : గ్రీవెన్స్ సెల్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమం కు వచ్చే దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు పంపటం జరుగు తుందని ఐటిడిఏ పథక నిర్వహణాధికారి సూరజ్ గనోరే అన్నారు.సోమవారం ఐటిడిఏ సమావేశపు హాల్లో ఇతర శాఖల అధికారులతో కలసి పి ఓ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 53 దరఖాస్తులు రావటం జరిగిందన్నారు. వై రామవరం మండలం కానివాడ పంచాయితీ ప్రజలు 6 కిమీ సి సి రోడ్డు పూర్తి చేయాలని సర్పంచ్ పల్లాల శిల్పా రాణి పల్లాల రాఘవమ్మ కోరారు.ఈ కార్యక్రమం లో స్పెషల్ డీప్యూటీ కలెక్టర్ డి ఎస్ శాస్త్రి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్ ఏజెన్సీ డిఈఓ మల్లేశ్వర రావు డిఎల్‌పిఓ రాఘవన్ సిడిపిఓ సంధ్యా రాణి డిప్యూటీ తహసీల్దార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ఏపిహెచ్ ఆర్డిఐ

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీనివాసరావు బృందం దర్శించుకున్నారు. వీరికి కార్య నిర్వహణాధికారి ఎస్ శ్రీనివాసమూర్తి పూల మాల వేసి ఘన స్వాగతం పలికారు. వీరు తొలుత కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని, స్వామి వారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చేయించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామి చిత్ర పఠం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

నూతన తహసీల్దార్‌గా చలపతిరావు

విశాలాంధ్ర - దేవీపట్నం : దేవీపట్నం మండలం నూతన తహసీల్దార్ గా పి వి చలపతి రావు సోమవారం పదవీ భాధ్యతలు చేపట్టారు. ఏలూరు కలెక్టరేట్ నుండి దేవీపట్నం తహసీల్దార్ గా బదిలీ పై వచ్చారు. ఆయనకు డిప్యూటీ తహసీల్దార్ పి.రామకృష్ణ కార్యాలయ సిబ్బంది గ్రామ రెవెన్యూ అధికార్లు రెవెన్యూ సహాయకులు అభినందనలు తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - చింతపల్లి : సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినిలు వసతి గృహ ఉపాధ్యాయులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ అన్నారు. లంబసింగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో సోమవారం ఆయన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోనే విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శీతాకాలం కావడంతో కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, పరిసరాల పరిశుభ్రత తో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. వైద్య శిబిరంలో వివిధ సమస్యలతో సతమతం అవుతున్న సుమారు 50 మందికి పైగా విద్యార్థినిలకు ఆయన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పడాల్, హెల్త్ విజిటర్ లక్ష్మి, ఏఎన్ఎం పద్మావతి, వసతి గృహ ఉపాధ్యాయునిలు, అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

ఐక్యతకు ప్రతీక గ్రామ దేవతల ఉత్సవాలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : గ్రామ దేవతల చల్లని కరుణచూపాలని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు, గ్రామ పెద్దలు ఏకమై చేస్తున్న శ్రీ నాగూరమ్మ తల్లి పండుగ నేడు మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. మత్స్యకార గ్రామమైన పూడిమడకలో నాలుగు గ్రామాలైన కడపాలెం, కొండపాలెం, జాలరిపాలెం, పూడిమడక (పెద్దూరు, పల్లిపేట, ఎస్సీ కాలనీ) గ్రామాల పెద్దలు, ప్రజలు ఏకమై నిర్వహిస్తున్న శ్రీ నాగూర్మమ్మ తల్లి పండుగ గ్రామస్తుల ఐక్యతను చాటుతున్నాయి. నాగూరమ్మ తల్లి, పండుగ నిర్వహణకు 15 రోజులు ముందుగా చాటింపు వేస్తారు.

ఎన్నికల సన్నద్ధత కోసం పల్లెకు పోదాం..ప్రజాపోరు

బీజేపీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సీతారామాంజునేయ చౌదరి

విశాలాంధ్ర - పెందుర్తి : భారతీయ జనతా పార్టీని ఎన్నికల కోసం సన్నద్ధత చేసే క్రమంలో ఏపీలో 25 లోక్ సభ, 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పల్లెకుపోదాం, ప్రజాపోరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గారపాటి సీతారామాంజునేయ చౌదరి (తపన్ చౌదరి) తెలియచేసారు. అనకాపల్లి జిల్లా, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం పార్టీ నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రామునాయుడు అధ్యక్షతన పెందుర్తిలో సోమవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సీతారామంజునేయ చౌదరి మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి 9,10, 11 తేదీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లోను పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులందరూ విధిగా పాల్గొనాలని సూచించారు. సమావేశంలో అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపూడి పరమేశ్వర్రావు, ప్రధాన కార్యదర్శి కర్రి చిట్టిబాబు, రాష్ట్రపార్టీ కార్యవర్గ సభ్యులు ఈర్లె శ్రీరామ్మూర్తి, పొనగంటి అప్పారావు, పార్లమెంట్ ఇన్చార్జ్ బివిఎస్ వర్మ, పార్టీ నాయకులు ముత్యాల అప్పారావు, వనుం సత్యన్నారాయణ, పట్టాభిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ ఫర్ ఓపీఎస్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మండల కేంద్రంలోనీ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యన ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటి ప్రభుత్వం నిరంకుశంగా మోసపూరితంగా వ్యవహరిస్తుందని, గత ఎలక్షన్ లో వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని దాని పేరున జిపిఎస్ తీసుకొచ్చి తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మోసం చేసిన వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, మండల అధ్యక్షుడు కే రాజారావు, కోశాధికారి ఎం మోహన్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శులు మేఘనాథ్, రాము ,సుధాకర్, నాని బాబు, సీతారాం, రామారావు, రాంబాబు, ఉపాధ్యాయులు మహేశ్వరి, వసంత కుమారి పాల్గొన్నారు

కోళ్ల ఫారం లబ్ధిదారులకు తక్షణమే న్యాయం చేయాలి

విశాలాంధ్ర - రావికమతం : కొత్తకోట ఎస్సి కోళ్ల ఫారం లబ్ధిదారులకు తక్షణమే న్యాయం చేయకుంటే ఈ నెల 15 నుంచి దళిత బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్టు ఆ సంఘం జిల్లా కన్వీనర్ మల్లేటి రాజు హెచ్చరించారు. సోమవారం కొత్తకోట కోళ్ల ఫారం వద్ద లబ్ధిదారులతో కలసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత 40 ఏళ్ళ కిందట స్థానిక ఎస్సి లబ్ధిదారు లకు జీవనం కోసం కోళ్ల పెంపకం పథకం చేపట్టారని తెలిపారు. కొంత కాలం కొనసాగిన తర్వాత నష్టాలు రావడం తో మూత పడ్డాయని, అప్పటి నుంచి మరో మార్గం లేక కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే వారికీ కేటాయించిన స్థలాలకు పట్టాలు మంజూరు చేయకుండా పాలకులు తిప్పు తున్నారని ఆరోపించారు. లబ్ధిదారులకు పట్టాలు ఇస్తామని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ, రావికమతం తహసీల్దార్ హామీ ఇచ్చి మాట తప్పారని పేర్కొన్నారు. వారం లోగా ఇచ్చిన హామీ ని అమలు చేయకుంటే ఈ నెల 15 నుంచి కొత్తకోట పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్సి లబ్ధిదారుల తో ఆమరణ నిరసన చేపడతామని రాజు స్పష్టం చేశారు.

రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు కేంద్రంపై రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలని స్టీల్ సిఐటియు గౌరవా ధ్యక్షులు జె అయోధ్యరామ్ కోరారు. ఈనెల 7, 8 తారీఖు లో న్యూఢిల్లీలో జరుగు ధర్నాలో పాల్గొనడానికి స్టీల్ సిఐటియు ప్రతినిధులు నేడు ఢిల్లీ పయనమయ్యారు.ఈ సందర్భంగా జె అయోధ్యరామ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ పార్టీ ఎజెండా అయిన ప్రభుత్వరంగ పరిశ్రమలను తన తాబేదారులైన కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా ధారపోస్తోందని ఆయన విమర్శించారు. అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ ను 100% వ్యూహాత్మక అమ్మకానికి పెట్టిందని, దానికి వ్యతిరేకంగా గడచిన 3 సంవత్సరాలుగా ఉద్యమాలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్, పి శ్రీనివాసరాజు, ఈ బృందానికి స్టీల్ సిఐటియు నాయకులు టి వి కె రాజు, శ్రీనివాస్, సతీష్, అప్పలరాజు, దాసరి శివ, నర్సింగరావు తదితరులతో పాటు వివిధ విభాగాల కార్మికులు ప్రయాణమయ్యారు.

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డిప్యూటీ డిఇఓ అప్పారావు

విశాలాంధ్ర - యస్.రాయవరం : త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అనకాపల్లి జిల్లా డిప్యూటీ డిఈఓ పి.అప్పారావు సూచించారు. సోమవారం మండల కేంద్రం ఎస్.రాయవరంలో మండల విద్యాశాఖ కార్యాలయం లోని మండలంలో గల హై స్కూల్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించి మంచి ఉత్తీర్ణత వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యాంశంపై మరింత అవగాహన కలిగే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం పథకం పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి ఏఎస్ఎన్ఎ మూర్తి పాల్గొన్నారు.

విడివికె ఉత్పత్తులతో మెరుగైన జీవనోపాధి : కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - అల్లూరి జిల్లా పాడేరు : వన్ ధన్ వికాస కేంద్రాలతో గిరిజన మహిళలకు జీవనోపాదులు మెరుగు పడతాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక జిసిసి కార్యాలయం ఎదురుగా విస్తర్ల తయారీ విడివికె ను ఐటిడి ఏ పిఓ వి.అభిషేక్, డి.ఆర్.డి. ఏ ,పి.డి. వి. మురళి తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడివికె ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విడివికె ఏర్పాటుతో 20 గిరిజన కుటుంబాలకు ఉపాధి మెరుగు పడుతుందన్నారు. విడివికెలకు అడ్డాకుల సేకరణ, చెల్లింపులపై అడిగి తెలుసుకున్నారు. వన్ ధన వికాస కేంద్రాలను సక్రమంగా నిర్వహించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, పాడేరు వి.డి.వి.కె. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి : ఉపముఖ్యమంత్రి బూడి

విశాలాంధ్ర - చీడికాడ : జగనన్న పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడన్నారు మండలంలోని తురువోలు జైతవరం గ్రామాలలో సోమవారం గడప గడపకు కార్యక్రమంల నిర్వహించారు గ్రామాలలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు అంతరం హెల్త్ క్లినిక్ రైతు భరోసాకేంద్రాలు ప్రారంభించారు ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారు ఎలా చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని పేద బడుగు బలహీన వర్గాల వారిని ఆదుకున్నారన్నారు ఈకార్యక్రమంలో జడ్పిటిసి లాలం శారదావరలక్ష్మి జానకిరామ్ ఎంపీపీ కూరచా జయమ్మ నారాయణమూర్తి వైకాపా మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు సర్పంచ్ మట్టా అప్పారావు ఉపసర్పంచ్ పి టి బాబు పరవాడ నాయుడు బలిజి దేవుళ్ళు మండల సచివాలయ కన్వీనర్ల ఈర్ల చైతన్య ఎంపీడీవో ఉమామహేశ్వరి ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కళల పురోభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ గోపాలపట్నం కళా సేవ పీఠం సభ్యులు ఆధ్వర్యం లో వన మహోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు, అధ్యక్షులు గోరకల రామదాసు, మాజీ అధ్యక్షులు చందు సుబ్బారావు, గౌరవాధ్యక్షులు కంపర అప్పారావు, ఉపాధ్యక్షులు గంపల అప్పారావు, ప్రధాన కార్యదర్శి ,డి ఎస్ నాయుడు, మాజీ గౌరవ అధ్యక్షుల టి.రామారావు, కంపర కనకరాజు ప్రసంగిస్తూ భవిష్యత్తులో కళా సేవ పీఠం ఆధ్వర్యంలో కళల పురోభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే ప్రాచీన సాంప్రదాయ కలలపై కళాకారుల సత్కారాలు పైన అలాగే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు, కళలు పైన నేటి యువతరానికి అవగాహన కల్పించడంపై పలువురు సభ్యులు పేర్కొన్నారు.

ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ లక్ష్మి

విశాలాంధ్ర - ఆనందపురం : జగనన్న సురక్షా పథకం కింద వైయస్సార్ ఆరోగ్య శ్రీ కార్డులను అర్హులైన సుమారు 1500 పేద వాళ్ళందరికీ గ్రామ సర్పంచ్ చంద్రలక్ష్మి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగినది. ఆరోగ్య శ్రీ పథకం కింద సుమారు 25 లక్షల వరకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వున్న జగనన్న ప్రభుత్వమే భరిస్తుందని సర్పంచ్ తెలిపారు. అమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో వచ్చేటువంటి పథకాలతో అంతా మందికి మేలు జరుగుతుందని చెప్పారు. జగనన్న అమ్మఒడి. జగనన్న ఆసరా. జగనన్న చేయూత .జగనన్న విద్యా దీవెన. ఇంకా ఎన్నో మొదలగను పథకాలను గురించి చెప్పడం జరిగింది. వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ షిణగం చిన్న రామారావు. చందక సూరిబాబు,వార్డు మెంబర్లు,వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొడిచెర్ల పిఎసిఎస్ చైర్మన్‌గా పొడగట్ల పాపారావు

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో గొడిచెర్ల పిఎసిఎస్ చైర్మన్‌గా, పొడగట్ల పాపారావు ని, అదే పదవిలో ఆరు నెలలు కొనసాగిస్తూ, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా, పిఎసిఎస్ లో సోమవారం, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ శుభ సంద ర్భంగా పాపారావు మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడుతానని, లావాదేవీలు అన్ని సమిష్టిగా చేస్తామని, పదవి కాలం ఆరు నెలలో పొడిగించినందుకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైవి. సుబ్బారెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే, గొల్ల బాబురావుకి కృతజ్ఞతలు తెలిపారు.

ముగ్గురు అధికారులను సస్పెండ్ చేయాలి : రేబాక మధుబాబు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : హాస్టల్ విద్యార్థి మృతికి కారకులైన విద్యుత్ శాఖ ఏఈ, నర్సీపట్నం ఏ ఎస్ డబ్ల్యూ ఓ శ్యామల, హాస్టల్ సంక్షేమ అధికారి ఈ ముగ్గురు పైన చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు, వివిధ దళిత సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం గ్రీవెన్స్ లో ప్రత్యేకించి హాస్టల్లో పరిస్థితి లు పైన పర్యవేక్షణ లేకపోవడం సక్రమ రీతిలో ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు పనిచేయడం లేదని ఫిర్యాదుల పేర్కొన్నామన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ. నర్సీపట్నం ఎస్ డబ్ల్యూ ఓ శ్యామల పలుసార్లు గొలుగొండ మండలం జోగంపేట ఎస్సీ బాయ్స్ హాస్టల్ కి వెళ్ళినప్పటికీ అక్కడ ఉన్న పరిస్థితులను గమనించడం లోను, భద్రత శానిటేషన్ పై దృష్టి సారించలేదని వారు ఆరోపించారు.అందువలనే విద్యార్థి విద్యుత్ షాక్ కిగురై మరణించారని అన్నారు. వార్డెన్ అప్పారావు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ కూ. నర్సీపట్నం ఎస్ డబ్ల్యూ శ్యామలకూ.ఫిర్యాదు చేసినప్పటికీ వారు స్పందించలేదన్నారు. వీరిద్దరి నిర్లక్ష్యంతోనే ఏడవ తరగతి చదువుతున్న తూబిరి దావీదు రాజు విద్యుత్ షాక్‌కి గురై మరణించారని ఆరోపించారు. ముగ్గురు పైనా చర్యలు చేపట్టక పోతే ఆందోళన చేపట్టాల్సిన వస్తుందని వారు కలెక్టర్ కు తెలియజేశారు. ఆయనతోపాటు కార్యక్రమంలో డీవీఎంసీ సభ్యులు బొడ్డెడ అప్పారావు ప్రభుత్వ రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మల్లారపు లోవ చందు మోస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'నాటు సారాను అరికట్టండి.. కుటుంబాలను రక్షించండి' కథనానికి స్పందన

విశాలాంధ్ర - చింతపల్లి : నాటు సారాను అరికట్టండి... కుటుంబాలను రక్షించండి అంటూ సోమవారం విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందన వచ్చింది. స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎల్ రాజు పిసిరి మామిడి గ్రామంలో స్వయంగా గ్రామస్తులకు నాటు సారా తయారీ, క్రయ విక్రయాలు, సారా సేవించడం వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ పరిధిలోని పిసిరి మామిడి గ్రామంలో 62 కుటుంబాలు ఉండగా నాటు సారా మహమ్మారికి బానిసలైన సుమారు ఏడేనిమిది మంది మృతి చెందడం వలన ఆయా కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో మహిళలు వితంతువులుగా, పిల్లలు అనాథలుగా మారారు. ఈ విషయాన్ని తెలుసుకున్న విశాలాంధ్ర ప్రతినిధి ఆదివారం ఆ గ్రామాన్ని సందర్శించి నాటు సారా అరికట్టండి కుటుంబాలను రక్షించండి అనే కథనాన్ని ప్రచురించడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సోమవారం ఆ గ్రామంలో మాదక ద్రవ్యాల వినియోగం, నాటు సారా తయారీ, క్రయవిక్రయాలు, వాటి వలన కలుగు అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఎస్ ఎల్ రాజు మాట్లాడుతూ గ్రామంలో అందరూ సమిష్టిగా నాటు సారా నిషేధానికి కంకణం కట్టుకోవాలన్నారు. మద్యం మహమ్మారి, మాదకద్రవ్యాల వినియోగం కుటుంబాలను చిన్నా భిన్నం చేస్తుందని గుర్తించాలన్నారు. ఇటువంటి వాటికి ప్రజలంతా దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆ శాఖ హెడ్ కానిస్టేబుల్ గణేష్, అప్పల నాయుడు, కానిస్టేబుల్ రహీం, లావణ్య, లోతుగెడ్డ సచివాలయ కన్వీనర్ శ్రీరాములు, పిసిరి మామిడి గ్రామస్తులు పాల్గొన్నారు.

మధ్యంతర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత

ఎన్ ఎస్ఈ ఎండి ఆశిష్‌కుమార్ చౌహాన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మధ్యంతర బడ్జెట్ లో అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇవ్వబడిందని నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ ఎస్ ఈ) ఎండి ఆసీస్ కుమార్ చౌహన్ అన్నారు. బడ్జెట్‌కు తాను 10/10 రేటింగ్ ఇస్తాన నన్నారు. ఈ బడ్జెట్ వృద్ధి, సంక్షేమం, ఆర్థిక నియంత్రణపై దృష్టి పెడు తుందన్నారు. అదే సమయంలో విధానాలు, పన్నులపై కొనసా గింపును నిర్ధారిస్తుందన్నారు. కఠినమైన, మృదువైన మౌలిక సదుపాయాలపై అధిక వ్యయం చేయడం తత్ఫలితంగా ఉద్యోగ కల్పనను సులభతరం చేయడం ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి కేంద్రీకరించ బడిందన్నారు. అదే సమయంలో, ఈ బడ్జెట్ పేదలు, రైతులు, మహిళలు మరియు యువతకి తగినంతగా ప్రాధాన్యతని అందిస్తుందన్నారు. ఇది మొత్తం ఆర్థిక వృద్ధికి మంచి సూచన, తద్వారా అనిశ్చిత ప్రపంచంలో మనల్ని మంచి స్థితిలో ఉంచు తుందన్నారు. విద్యుత్, ఆరోగ్యం, గృహ నిర్మాణం, వంటగ్యాస్ ఆర్థిక చేరికలపై కవరేజీతో పేదలు నిరుపేదలకు సామాజిక భద్రతా ఫ్రేమ్‌వర్క్ నేడు అమలులో ఉందన్నారు. మొత్తం మీద, వృద్ధి, వివేకం మరియు పారదర్శకతపై నిరంతర దృష్టితో మార్కెట్లకు ఇది సానుకూల బడ్జెట్ అని చెప్పారు.

తహసీల్దార్‌గా మౌలానా ఫాజిల్

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : వి ఆర్ పురం మండల నూతన తాసిల్దారుగా ఎస్‌డి మౌలానా ఫాజిల్ సోమవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ మాట్లాడుతూ సిబ్బంది అందరూ అంకిత భావంతోపనిచేయాలని సూచించారు. ఎన్నికలబదిలీల ప్రక్రియలో బాగంగా ఇక్కడకు రావడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో సిబ్బంది ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు ప్రజలు సమన్వయంతో పనిచేసి సక్రమంగాఎన్నికలు జరిగేలాచూడాలని అన్నారు. ఎస్.డి.ఎస్. సంస్థ అధ్యక్షులు విగాంధీబాబు తహసిల్దార్ మౌలానాఫాజిల్ ను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారుఈ కార్యక్రమం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ సీనియర్ అసిస్టెంట్ జూని యర్ కన్నారావు సందీప్ వి.ఆర్.ఓ.. యస్.గంగ భవాని యస్.రమాదేవి. జి.హైమావతి. యం.దూలయ్య పి.అప్పారావు. పి.వినోద్ కుమార్. వై.దినేష్. జి. రామిరెడ్డి. వి.ఆర్.ఏ. యమ్. ప్రసాద్. సిహెచ్. రవి. సీతారాములు. జి.రవి.సీతారాములు బి.శ్రీను .పోసి. శేఖర్. రఘు సాయమ్మ.గంగమ్మ పాల్గొన్నారు.

11న దళిత సింహా గర్జన : మాజీ ఎంపీ హర్షకుమార్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రాజమండ్రి వేమగిరిలో ఈ నెల 11న జరగనున్న సింహగర్జన భారీ బహిరంగ సభ విజయ వంతం చేయాలని కాంగ్రెస్ మాజీ ఎం.పి. జీవీ హర్షకుమార్ కోరారు. డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల పథకాలు రద్దు పట్ల దళిత జాతి ఆగ్రహంగా వుంది. తమ మనోభావాలు వెల్లడి గాను ఈనెల 11న రాజమండ్రిలో దళిత సింహా గర్జన తల పెట్టాము. రాష్ట్రంలో దళితులు రెండో స్థాయి పౌరులుగా వుంటున్నారు. రాష్ట్రంలో 23 దళిత పథకాలు రద్దు చేశారు. విద్యకు పెద్ద పీట ఇంగ్లీష్ మీడియం అమలు అని గొప్పలు చెబుతున్నారు. అమ్మ వొడికి తూట్లు పొడిచి, ఇంటికి ఒక్కరికే అమ్మ ఒడి ఇవ్వడం అన్యాయం. నవరత్నాలుకి రాష్ట్ర బడ్జెట్ నిధులు మంజూరు చేస్తారు. కానీ, అమ్మ ఒడికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తున్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో మాల మహానాడు, దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు, సత్యవాణి, వసంత అప్పారావు, ఎస్. అంతోనీ, పాల్గొన్నారు.

దరఖాస్తు తిరస్కరణకు గల కారణాలు తెలపాలి

జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : స్పందనలో వచ్చిన దరఖాస్తులలో తిరస్కరించిన వాటికి గల కారణాలను అర్జీదారునకు తెలియ జేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ. స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగంగా చేయాలన్నారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డిఆర్ఓ బి. దయానిధి డిఆర్డిఏ పీడీ శచీదేవి స్పందన అర్జీలను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 380 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డొంకరాయిలో సిఆర్పిఎఫ్ యఫ్/42 బెటాలియన్ ఆధ్వర్యంలో

నిరుపేద గిరిజన మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ

విశాలాంధ్ర - వై.రామవరం : అల్లూరి సీతారామరాజు జిల్లా వైరామవరం మండలం బొడ్డగండి పంచాయితీ డొంకరాయి లో సిఆర్పి ఎఫ్ క్యాంప్ ఆఫీస్ లో డిప్యూటీ కమాండెంట్ బి.రత్నమ్మ, సర్పంచ్ సంధ్యారాణి ముందుగా జ్యోతిని వెలిగించి అనంతరం సివిక్ యాక్షన్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం లో 15 మంది నిరుపేదలకు గిరిజన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. డిప్యూటీ కమాండర్ రత్నమ్మ మాట్లాడుతూ డొంకరాయి సిఆర్పిఎఫ్ క్యాంప్ ఆఫీసులో టైలరింగ్ ట్రైనింగ్ 45 రోజులు ఈ గ్రామాలు కు సింధు వాడ మెట్టగూడ, గంగవాడ, మంగంపాడు, డొంకరాయి ఐదుగ్రామాలకు భోజన వసతి కల్పించి టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చారు. అనంతరం ఈరోజు 5 గ్రామాల లోని మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు .సిఆర్పి క్యాంప్ ఆఫీస్ లో విద్యార్థులు బెటాలియన్ జవాన్లు దేశభక్తి పాటలు గిరిజన సంప్రదాయం నృత్యాలు చేసి చూపరులను అలరించారు .వారికి కమాండెంట్ చేతుల మీదగా బహుమతులు అందజేశారు. వచ్చినవారికి భోజనాలు సదుపాయం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ జే.నితిన్ సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ సివి గౌడ ఎస్సై శివకుమార్ ఉప సర్పంచ్ కూన సిఆర్పిఎఫ్ యఫ్/42 బెటాలియన్ డొంకరాయి గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత పై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - యస్.రాయవరం : గ్రామాల్లో పరిశుభ్రత పాటించి పారిశుధ్య పనుల నిర్వహణపై దృష్టి సారించాలని ఎంపీడీవో కే.సత్యనారాయణ మూర్తి ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పారిశుధ్య నిర్వహణ వీధిలైట్లు మరమ్మత్తులు ఇంటి పన్ను వసూలు చేయించాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపి ఆర్ డి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు రమేష్ బాబు, రామిరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వేములవలస ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జాతీయ రక్షణ అధికారులు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని వేముల వలస సచివాలయం పరిధిలోగల గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ రక్షణ శాఖ కళాశాల నుండి 15 మంది డిఫెన్స్ అధికారులు ఎం.కె ఏవీఎస్, విఎం,ఎన్ డి సి సీనియర్ డైరెక్టర్ స్టాఫ్ ఆధ్వర్యంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షణ చేసి, ఆరోగ్య కేంద్రంలో గల సిబ్బంది విధులు గూర్చి ఆరోగ్య సేవలు ఏ విధంగా ప్రజలలోకి అందిస్తున్నారో తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేసి, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సూర్య కుమారి, స్థానిక నాయకులు కోరాడ రాంబాబు, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమామతి మేడం, డాక్టర్ షహనాజ్ సాదియా, సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి , ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం రావు, డిపిఎంఓ. భీమేశ్వరరావు, సి హెచ్ ఓ గంట సూర్య కళ, ఏ.కల్పన, మానస ఇంకా, స్వర్ణ లత, యశ్వంత్, ఎఎన్ఎం.ఉమా, మంగ వేణి, గంగాదేవి ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

7న మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - హుకుంపేట : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు,చైర్మన్ ల అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ టి డి పి ఓ అభిషేక్ ల ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 7న మెగా రక్త దాన శిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో వెంకటరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో పలువురు గర్భిణు లు, బాలింతలు, రక్తహీనతతో బాధప డుతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని ఈ శిబిరం నిర్వహిస్తు న్నట్టు ఆయన తెలిపారు. శిబిరంలో మండలంలోని 33 పం చాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గిరిజన యువతీ,యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు. శిబిరా నికి జిల్లా కలెక్టర్, పీవో హాజరుకానున్నరని ఆయన తెలిపారు.

అరకులోయ నూతన తహశీల్దార్‌గా సోమేశ్వరరావు

విశాలాంధ్ర - అరకులోయ : అరకులోయమండల తహశీల్దార్ పి,సోమేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నుండి బదిలీపై అరకు వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన ఏ. వేణుగోపాల్ పార్వతిపురం, మన్యం జిల్లాకు కుర్పంకు,బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి సోమేశ్వర రావు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ రెవెన్యూ సమస్యలపై దృష్టి పెడతానని ముఖ్య ంగా అసైన్ భూముల క్రమబద్ధీకరణ, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, కౌలు రైతులకు రుణాలు, పంట కోత, ప్రజ ప్రయోజనాలు మొదలగు అం శాలతో పాటు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా చేస్తామని అయన తెలిపారు.

నాటుసారా విక్రయిస్తున్న ఒక వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - హుకుంపేట : 16 లీటర్లు నాటుసారా విక్రయిస్తున్న ఒక వ్యక్తి ని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ బి.సతీష్ పేర్కొ న్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో కొట్నాపల్లి పంచాయతీ మత్స్య పురం గ్రామానికి చెందిన బురిడీ బోజ్జన్న వద్ద 16 లీటర్లు నాటు సారా స్వాదీనం చేసుకు న్నాట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామంలో నాటు సారా అమ్ముతు న్నారనే సమాచారంతో తనికీలు చేపట్టగా బోజ్జన్న విక్రయిస్తున్నట్టు సమాచారం మేరకు పట్టుకు న్నామని ఉన్నారు. ఈవ్యక్తి పై కేసు నమోదు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించామని ఎస్ ఐ తెలిపారు. గ్రామాల్లో నాటుసారా, బెల్టు షాపులు, విక్రయాలు నిర్వహించిన వారిపై కేసులు పెడతమని ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బం ది ముండ్రో, దాస్, జయకుమార్ పాల్గొన్నారు.

ఐక్యూఏసి కోఆర్డినేటర్‌గా ఆచార్య గిరిజా శంకర్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఐక్యూఏ సి కోఆర్డినేటర్‌గా ఫార్మసీ కళాశాల ఆచార్యులు ఆచార్య జి.గిరిజా శంకర్ నియమితులు అయ్యారు. సంబంధిత ఉత్తర్వులను ఆంధ్ర విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఆచార్య జి.గిరిజా శంకర్ కు అందించారు.

విద్యార్థులు అల్లూరి స్మారక ప్రాంతాల సందర్శన

విశాలాంధ్ర - గొలుగొండ : అల్లూరి సీతారామరాజు రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షురాలు, తుని మండలం డి. పోలవరం ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వాడపల్లి వెంకటరమణమ్మ స్వాతంత్ర్య సమర యోధులు అల్లూరి సీతారామరాజు చరిత్రను విద్యార్థులకు అవగాహన కల్పించే నిమిత్తం సోమవారం విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆమె సొంత ఖర్చులతో బస్సు ఏర్పాటు చేసి కృష్ణదేవిపేట అల్లూరి స్మారక పార్కు, నర్సీపట్నంలో ఉన్న కవర్డు, హైటర్ సమాధులను సందర్శించారు. ఈ సందర్భంగా వాడపల్లి వెంకటరమణమ్మ విద్యార్థులకు కృష్ణదేవిపేటలో ఉన్న అల్లూరి స్మారక పార్కులో ఉన్న అల్లూరి, గిరిజన యోధుడు గంటం దొర సమాధులకు నివాళులు అర్పించి, నర్సీపట్నం-చింతపల్లి ఘాట్ రోడ్ లో జరిగిన భీకర యుద్ధంలో అల్లూరి సేనలచే నేల కూల్చబడిన నర్సీపట్నంలో ఉన్న కవర్డు, హైటర్ సమాధులను చూపించి, వారి చరిత్రల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారి త్యాగ ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని, పాఠ్యపుస్తకాలతో పాటు అటువంటి త్యాగధనుల చరిత్రలను మననం చేసుకుని ఉన్నత చదువులు అభ్యసించి, దేశ అభివృద్ధికి పాటుపడాలని వాడపల్లి వెంకటరమణమ్మ విద్యార్థులకు ఉద్బోధించారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటాను : శాంతకుమారి

విశాలాంధ్ర - డుంబ్రిగుడ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని ఆదివాసీలందరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పాచిపెంట సంతకుమారి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ భవనం వద్ద సోమవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, చట్టాలపై తనకు అవగాహన ఉందని ,వాటిని కాపాడుకోవడానికి, సమర్థవంతంగా అమలు జరిగే విధంగా ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అని అందరిని కలుపుకునే పార్టీ అని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఉండాలన్న, రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకొస్తేనే అది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతంలో ప్రత్యేక గిరిజన డిఎస్సి భర్తీ చేయాలని, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని గతంలో నేను పోరాటం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సిహెచ్ సాయి బాబా, సోమేశ్వరావు, పి చిన్నస్వామి, జగన్నాథం, మితుల, జగన్నాథం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఏఎస్పి రాహుల్ మీనా

విశాలాంధ్ర - చింతూరు : రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని చింతూరు ఏ ఎస్పీ రాహుల్ మీనా పేర్కొన్నారు. సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలోప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులు గా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలు నడిపేటప్పుడు సంకేతాలను పాటించాలని కోరారు. డియంహెచ్‌ఓ పుల్లయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే 108 వాహనానికి ఫోన్ చేసి తెలపాలని, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉంటే క్షతగాత్రులను ఆలోచించకుండా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. సీఐ గజేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు బైక్ రైడింగ్ చేసి ప్రమాదాలు కోని తెచ్చుకోవద్దని, అధికంగా అతివేగం వల్ల మైనర్ బాలికలు బాలురు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్ ఐ శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్స్ జగదీష్ బాబు, శ్వేత సాయి పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలను వివరించారు.

మొక్కజొన్న సాగు పంటలను పరిశీలించిన ఏవో చలం

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలంలో ఉన్న కృష్ణాపురం గ్రామంలో రైతులు వేసిన మొక్కజొన్న సాగు పంటను సోమవారం పద్మనాభం వ్యవసాయ అధికారి ఎంవిఎస్ చలం పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న పంట సాగు బాగా ఉన్నదని, ఆరోగ్యకరంగా ఉందని అదే విధంగా రాగి పంట కూడా చాలా బాగుందని ఈ సందర్భంగా తెలియపరిచారు మొక్కజొన్నకు కత్తెర పురుగు కనిపిస్తే ఇమామెక్టిన్ బెంజుఎట్ మందును వంద గ్రాములు ఒక ఎకరంకు పిచికారి చేయవలెను ప్రతి రైతు పండించే రాగి మొక్కజొన్న పెసర నువ్వులు మినుములు వేరుశనగ పంటలను పంట నమోదుగా చేసుకోవాలని, ఈ క్రాఫ్ రబీలో ఏ పంట లేసినా తోటలు వేసిన నమోదు చేసుకోవడం తప్పనిసరి అని తెలిపారు రైతుల పురుగుమందులు వాడేటప్పుడు కొనేటప్పుడు ఆర్బి కె కేంద్రాల్లో ఉన్న వ్యవసాయ అధికారులు ను సంప్రదించి సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు ముందుగా పురుగు మందులు కావాలన్న రైతులు తగిన సొమ్మును ఆర్బికే కేంద్రాల్లో చెల్లించిన యెడల నాణ్యమైన ఖచ్చితమైన ధరకు వ్యవసాయ శాఖ తెప్పించడం జరుగుతుందని రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇప్పటివరకు మండలంలో 150 ఎకరాలలో రాగి 670 ఎకరాలలో మొక్క జొన్న 130 ఎకరాలలో మినుములు 40 ఎకరాలలో పెసలు , వరి 118 ఎకరాలు 25 ఎకరాలు నువ్వులు, ఉలవలు 8 ఎకరాలు ,4 ఎకరాల వేరుశెనగ సాగు చేయబడుతున్నాయని తెలిపారు మరో 8 రోజులలో వరి. రాగి పంట లేయడం పూర్తవుతుంది వ్యవసాయ అధికారి ఎంవీఎస్ చలం అని తెలిపారు.

చింతపల్లి తహశీల్దార్‌గా రాధాకృష్ణమూర్తి

విశాలాంధ్ర - చింతపల్లి : 2024 లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తహసీల్దార్‌ల బదిలీలలో భాగంగా ప్రభుత్వం సిహెచ్ రాధాకృష్ణమూర్తిని చింతపల్లి తహసిల్దార్ గా నియమించింది. సోమవారం ఉదయం ఆయన బాధ్యతలు స్వీకరించారు. మన్యం జిల్లా కార్యాలయంలో విధులు నిర్వర్తించిన రాధాకృష్ణమూర్తి చింతపల్లి తహశీల్దార్ గా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను స్థానిక మండల డిప్యూటీ తహశీల్దార్ గిడ్డి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ డివి గాంధీ, వీఆర్వోలు టి.రామారావు, డి.నాగరత్నం, ఎం.పూర్ణచంద్రరావు, కే కొండలరావు, ఎల్ వం ప్రసాద్ లు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ శాఖ సిబ్బందితో పాటు ప్రజలకు అందుబాటులో ఉండటమే కాకుండా విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ ధ్రువపత్రాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అన్ని శాఖల ఉద్యోగులతో సమన్వయంతో పనిచేస్తానని, ప్రతి ఒక్కరూ విధులలో తనకు సహాయ, సహకారాలు అందించాలన్నారు. ఇప్పటివరకు ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన సిహెచ్ లత్సా పాత్రుడు శ్రీకాకుళం జిల్లాకు తహశీల్దార్ గా బదిలీపై వెళ్లిన విషయం పాఠకులకు తెలిసింది. ఈ క్రమంలో ఖాళీ అయిన స్థానంలో రాధాకృష్ణమూర్తి తహశీల్దార్‌గా సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - భీమిలి : అనిల్ నీరుకొండ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ 1వ మరియు 2వ విద్యార్థుల కోసం అకడమిక్, కెరీర్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించే రెండు రోజుల మోటివేషనల్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం 2024 ఫిబ్రవరి 2 మరియు 3 తేదీలలో కళా డాక్టర్ పి.వి. సుధాకర్, అనిల్ నీరుకొండ ఎడ్యుకేషనల్ సొసైటీ డీన్ , అనిల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.వంశీకృష్ణ రెడ్డి ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని తమ విలువైన అవగాహనలను, అనుభవాలను పంచుకున్నారు. ఈ చొరవ తమ విద్యార్థులకు సంపూర్ణ అభివృద్ధి అవకాశాలను అందించడంలో ఇన్‌స్టిట్యూట్‌ల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, విద్యావేత్తలలో మాత్రమే కాకుండా వారి భవిష్యత్ కెరీర్‌లు మరియు వ్యవస్థాపక ప్రయత్నాలలో కూడా రాణించడానికి వారిని శక్తివంతం చేస్తుంది.

పలు కార్యక్రమాల్లో బిజీగా బెహరా

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92 వ వార్డు ఆర్ఆర్.వి పురం ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయ 29వ వార్షికో త్సవం సందర్భంగా ఆదివారం పరస నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, స్వామివారి దర్శించు కుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. పిదప జీవీఎంసీ 91వ వార్డుకి స్వచ్ఛత ఏకో సేవా అవార్డ్స్ 2024లో భాగంగా జోన్ 8 వార్డ్ 91 వ వార్డుకి రెండవ స్థానం వచ్చిన సందర్భంగా భాస్కరరావు రెండవ బహుమతి 10 లక్షల రూపాయల చెక్కును వార్డు అభివృద్ధి నిమిత్తం అందజేసి,జోన్ 8 ఏ.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ కృష్ణంరాజు, 91 వ వార్డు సానిటేషన్ సూపర్వైజర్ కెవి రమణ, సానిటరీ ఇన్స్పెక్టర్ సన్యాసిరావుని, సచివాలయం కార్యదర్శులు, ఔట్సోర్సింగ్ సూపర్వైజర్లని ఘనంగా సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం బాజి జంక్షన్ తోట పొలమాంబ ఆలయ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

బస్సు ప్రమాద బాధితులకు నేటికీ పరిహారం ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర - అల్లూరి జిల్లా పాడేరు : పాడేరు ఘాటిలో ఆర్టీసీ బస్సు బోల్తా పడి కొంతమందికి ఎముకలు విరిగి మరి కొంతమంది స్వల్ప గాయాలు పాలైన బాధితులకు తక్షణమే నష్ట పరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరము 2023 ఆగస్టు 20వ తేదీన విశాఖపట్నం వైపు నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు పాడేరు ఘాటిలో బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు చనిపోగా మరి కొంతమందికి ఎముకలు విరిగిపోయింది మరి కొద్ది మందికి స్వల్ప గాయాలు పాలైన పరిస్థితి ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం. ఎముకలు విరిగిపోయిన ఒక్కొక్క బాధితులకు 5 లక్షల రూపాయలు స్వల్ప గాయాలు అయిన ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే...! ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర మంత్రి మరియు జిల్లా అధికారులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులందరికీ మెరుగైన చికిత్స, ప్రమాదంలో గాయపడిన వారికి నష్ట పరిహారం ఇస్తామని ప్రకటించారు. కానీ నేటిక ఐదు నెలలు గడుస్తున్న ప్రమాదా బాధితులకు పరిహారం అందించకపోవడం చాలా దుర్మార్గమన్నారు. ప్రమాద బాధితులు జిల్లా అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం శూన్యంగా కనిపిస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన రెండు కుటుంబాలకి మాత్రమే పరిహారం అందింది. మిగతా బాధితులకు ఎముకలు విరిగి స్వల్పగల గాయాలు పాలైన వారికి ఇప్పటివరకు ఎటువంటి పరిహారం అందించకపోవడం ఇంతకన్నా దుర్మార్గమైన పరిస్థితి ఇంకేమీ లేదని తక్షణమే రోడ్డు ప్రమాద బాధితులకు పరిహారం అందించాలని లేనిపక్షంలో రోడ్డు ప్రమాద బాధితులతో ఆందోళన చేయడానికి కూడా వెనకాడబోమని వారన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధితులు. కుంబిడి సుబ్బలక్ష్మణ రావు, బోయిన నాగేశ్వరరావు, కిలో బోడరాజు, కుర్ర బుంజు బాబు, వంతల కోటి బాబు, పాంగి సింహాద్రి, పర్లాబు ప్రభ, గేమేలి నాగేష్, తాంగుల జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ఏపీ విద్యావ్యవస్థ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విద్యారంగ ప్రగతిపై మేధావుల హర్షం వ్యక్తంచేశారు .అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ విద్య వ్యవస్థ పయనిస్తోందని మేధావులు అభిప్రాయపడ్డారు. పౌర గ్రంథాలయంలో నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో 'ప్రగతి బాటలో రాష్ట్ర విద్య వ్యవస్థ' అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా సభా ధ్యక్షులు అంబేద్కర్ విశ్వవిద్యాలయం (శ్రీకాకుళం) పూర్వ వీసీ ఆచార్య హెచ్ లజపతి రాయ్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించే విధంగా పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రపంచ స్థాయి సామర్థ్యాలను అందిపుచ్చుకునే విధంగా అందరికీ వనరులు, అవకాశాలను, నాణ్యమైన విద్య వ్యవస్థలను అందుబాటులో ఉంచారన్నారు. క్వాలిటీ ఎడ్యుకేషన్ నేడు అందుబాటులో ఉంచారన్నారు. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరామ మూర్తి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి మానవ వనరులు ఎంతో కీలకమని చెర్పారు. జర్మనీ, జపాన్ దేశాలు తమ దేశ యు వతను ఉన్నత, సాంకేతిక విద్య వంతులుగా తీర్చిదిద్ది మెరుగైన ప్రగతిని సాధించాయని, ఇదే తరహాలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పని చేస్తున్నారన్నారు.ఏయూ విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేస్తున్న సంస్కరణలు ఫలితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అణగారిన వర్గాల పిల్లలు పాఠశాల బాట పడుతున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా విద్యను ఆస్తిగాప్రతీ కుటుంబానికి అందించే దిశగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పని చేస్తున్నారన్నారు. ఏయూ కామర్స్ మేనేజ్మెంట్ విభాగం విశ్రాంత ఆచార్యులు పి.విశ్వనాథం మాట్లా డుతూ దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రంలో ఏపీ నిలుస్తోందన్నారు. ఏయూ కామర్స్ మేనేజ్మెంట్ విభాగం విశ్రాంత ఆచార్యులు సి.హెచ్.సూర్య నారాయణ మాట్లాడుతూ రాష్ట్రం విద్య రంగంలో సాధిస్తున్న ప్రగతి శ్లాఘనీయమన్నారు. 21వ శతాబ్దంలో శరవేగంగా మార్పులు జరుగుతున్నాయని, వీటిని అనుగుణంగా రాష్ట్రంలో యువతను సన్నద్ధం చేసే విద్య వ్యవస్థను నేడు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిం దన్నారు. బివికె కళాశాల రిటైర్డ్ లెక్చరర్ సి.వెంకట రావు మాట్లాడుతూ కేవలం ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉన్న ఐబి విద్యను నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైతం అందుబాటులోకి తేవాలనే ఆలోచన విప్లవాత్మక మార్పులకు నాందిగా నిలుస్తుందన్నారు.

5 కోట్ల అమర్... ఐదు వందల కోట్లకు ఎదిగారు...?

- అమర్ అండ్ కో అక్రమ ఆస్తులపై సిబిఐ విచారణ జరపాలి
-జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్యమంత్రి జగన్ పేరుచెప్పి ఆయనకు తెలియకుండా ఐదు వందల కోట్ల రూపాయలను సంపాదించడం వల్లే టికెట్ పోయిందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. సోమవారం పౌర గ్రంథాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మంత్రులలో చిన్నవాడైన అమర్నాథ్ కు ఎంతో ప్రేమతో సీఎం జగన్ కీలక మైన శాఖలు అప్పగిస్తే ఉత్తరాంధ్రా సీనియర్ మంత్రులు, చివరకు ముఖ్యమంత్రి షాక్ అయ్యేవిధంగా వందల కోట్లు సంపాదించారని పేర్కొన్నారు. ఆ కారణంగానే కోడిగుడ్డు మంత్రి అమర్ కు ఇటు ఎంఎల్ఏ సీటు, అటు ఎం పీ సీటు దక్కలేదని, అందుకే తన తలరాత జగన్ రాస్తారంటూ వేదాంతం వల్లిస్తున్నాని ఎద్దేవా చేశారు. గంగవరం పోర్టు ను జగన్ అమ్మేస్తే అందులోకి రూ.200 కోట్ల స్క్రాప్ ను అమర్ అమ్మేశారని, వేల కోట్ల లంచాల కోసం గంగవరం పోర్టులోని ప్రభుత్వ వాటాలను జగన్ అదానీకి అమ్మేస్తే అదే బాటలో అక్కడ నిల్వ వున్న రూ. 200 కోట్ల విలువైన స్క్రాప్ ను ఏకంగా జగన్ పేరు చెప్పి మంత్రి అమర్ అమ్మేసుకొన్నారన్నారు. విజయ నగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్న శ్రీను, విశాఖ రూరల్ పార్టీ అధ్యక్షుడు, అమర్ బినామీ అయిన బొడ్డేటి ప్రసాద్, మాజీ జడ్పీటీసీ, జిల్లా రైతు సలహా మండలి అధ్యక్షుడు చిక్కాల రామారావులతో కలసి ఈ వ్యవహారాన్ని జాగ్రత్తగా చక్క బెట్టేశారన్నారు. సాటి వైఎస్సార్ కాంగ్రెస్ శాసనసభ్యుడు కరణం ధర్మశ్రీ ఈ కుంభకోణాన్ని ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లేంత వరకూ తెలియకపోవడం పట్ల షాక్ కు గురైయ్యరని, పాయకరావుపేట దక్కన్ కెమికల్స్, నక్కపల్లి హెటిరో డ్రగ్స్ లోనూ కుంభకోణాలే పరిశ్రమల మంత్ర హోదాలో విశాఖకు కొత్త పరిశ్రమలను తీసుకురాకపోగా వున్న కంపెనీలను బెదిరించి కోట్లలో అమర్ గ్యాంగ్ లబ్ధి పొందినట్లు తెలిసిందన్నారు. దక్కన్ కెమికల్స్, హెటిరో డ్రగ్స్ వంటి పరి శ్రమల నుచ్చే కాకుండా పరవాడ ఫార్మా సిటీలో, అచ్యుతపురం సెజ్ లలో పూడిమడక ఫార్మా కంపెనీల లో భారీగా వసూలు చేయడం తో పాటు వాటికి బొగ్గు సరఫరా చేసే కాంట్రాక్ట్ ను తీసుకొన్నారని ముఖ్యమంత్రికి ఫిర్యాదులు వెళ్లాయన్నారు. గుడివాడ అమర్ బ్యాచ్ అరాచకాలు సీనియర్ మంత్రి బొత్స సత్యానారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న విజయనగరం జిల్లాకూ విస్తరించాయని, ఇటీవల శంకుస్థాపన జరుపుకొన్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కాంపౌండ్ వాల్ నిర్మాణం కాంట్రాక్టు కూడా వీరే కొట్టేసినట్లు తెలిసిందన్నారు. విస్సన్న పేట భూములు, ఆర్ ఇ సీ ఎస్ లో ఉద్యోగ నియామకాలు, అనకాపల్లి క్వారీల నుంచి వసూళ్ల వంటి వాటితో అమర్ ఐదు వందల కోట్లను దాటిపోయారనే సమాచారం వుండడంతోనే ఆయనకు ముఖ్యమంత్రి టికెట్ ఆపారని తెలిసిందన్నారు. అమర్ పై, ఆయన గ్యాంగ్ వసూళ్లు, బెదిరింపులు, కాంట్రాక్టులపై సీబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆర్ ఇ సీ ఎస్ లో , విస్సన్నపేటలో 600 ఎకరాలలో అమర్ వసూళ్లు బహిరంగమైనా ఆయనపై చర్యలు తీసుకోక పోవడం దారుణం అన్నారు. దేశంలో ఐటీ వృద్ధి 9.2శాతానికి ఎగబాకిందని, పొరుగు రాష్ట్రం తెలంగాణాలో 31శాతానికి వృద్ధి చెందితే ఏపీలో కేవలం 0.14శాతమే ఉందని మండిపడ్డారు. వంద లాది పరిశ్రమలు మూత పడ్డాయని, పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, 400 మంది సిబ్బంది ఉన్న ఐబీఎం సంస్థను సాగనంపారని, 3500మంది ఉన్న హెచ్ఎస్బీసీ వెళ్లిపోయిందని, విస్తరణ పేరిట ఇన్ఫోసిస్ తన కార్యకలాపాలు సాగిస్తే వైసీపీ తన ఖాతాలో వేసేసుకుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో ఉత్తరాంధ్ర సమన్వయకర్త లు నాగలక్ష్మి చౌదరి, త్రివేణి, కిరణ్ ప్రసాద్, రూప, బంటు రవి పాల్గొన్నారు.

33 టన్నుల చెర్రీ కాఫీ విక్రయం

విశాలాంధ్ర - అల్లూరి జిల్లా పాడేరు : చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్, మాక్స్ సంస్థ సేకరించిన 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో వి. అభిషేక్ తో కలిసి వేలం ద్వారా విక్రయించారు. ముందుగా ప్రకటించిన మేరకు కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో 150 మెట్రిక్ టన్నుల పార్చిమెంట్ కాఫీ నిల్వలకు, 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలకు సోమ వారం వేలం నిర్వహించారు. 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలను పాడేరు పట్టణానికి చెందిన మోదమాంబ ట్రేడర్స్ సయ్యపు రెడ్డి శ్రీనివాస్ కిలో చెర్రీని రూ.140లకు కొనుగోలు చేయడానికి వేలంలో ముందుకు రావడంతో ఆయనకు విక్రయించడానికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. పార్చిమెంట్ కాఫీ కిలో, రూ.200లు వరకు వేలంలో ధర పలికింది. రూ.305 లకు తక్కువకు విక్రయించేది లేదని పార్చిమెంట్ కాఫీ విక్రయాలను నిలుపుదల చేసారు. కాఫీని విక్రదించగా వచ్చిన లాభాలను కాఫీ రైతులకు బోనస్ గా చెల్లించవలసి ఉందని మంచి ధర వచ్చే వరకు వేసి ఉంటామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, కాఫీ బోర్డు డి. డి. రమేష్, ఎకో పల్పింగ్ యూనిట్ అకౌంటెంట్ సత్యనారాయణ, బెంగుళూరుకు చెందిన పలువురు ట్రేడర్లు పాల్గొన్నారు.

అధికారులను మర్యాద పూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : పాయకరావుపేట మండలంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అధికారులను వైసీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. ఎంపీడీవో గా స్వప్న, తహ సిల్దారుగా సూర్యనారాయణ పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ చిక్కాల రామారావు, వైసిపి జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జడ్పిటిసి లంకా సూర్యనారాయణ, జగతా శ్రీను, ఇసరపు తాతారావు, చోడిపిల్లి శ్రీనివాసరావు, కోడా కోటేశ్వర రావు, పస్నీరు పాపారావు, పడాల సోమన్న దొర, వంగలపూడి రామారావు, తూము రాజబాబు, దేవవరపు వెంకటేశ్వరరావు, యజ్జల సత్య నారాయణ, పక్కుర్తిలోవ కుమార్ పాల్గొన్నారు.

విధులలో నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర - వై.రామవరం : విధులలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించేది లేదని వై. రామవరం నూతన తహశీల్దార్ నాగరాజు కార్యాలయ సిబ్బందికి సూచించారు. పచ్చిమ గోదావరి జిల్లా పెదవేగి మండలం నుడి ఎన్నికల బదిలీలు లో బాగంగా నియామకం అయిన ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది తో సమావేశమై ఎన్నికలు ప్రవేశిస్తున్న తరుణం లో సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉండాలని అన్నారు.అనంతరం సిబ్బంది తహశీల్దార్ ను శాలువాలు తో స్వాగతించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఉచిత మెడికల్ టెస్టులు నిర్వహించండి

కలెక్టర్ మల్లికార్జునకు జర్నలిస్టు సంఘాలు వినతి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జర్నలిస్టులకు గతంలో లాగే ఉచితంగా మెడికల్ టెస్తులు నిర్వహించాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ .మల్లికార్జునకు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు.2023 తొలి జాబితాలో ప్రెస్ అక్రిడేషన్లు మొదటి విడత పొందిన వారు మాత్రమే గత సారి డాల్ఫిన్ డయాగ్నిసిస్ సెంటర్ లో నిర్వహించిన ఉచిత మెడికల్ టెస్టులు చేయించుకో గలిగారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. మలి విడత అక్రిడేషన్లు జారీలో కొంత జాప్యం వల్ల మిగిలినవారు చేయించుకోలేకపోయారని ఆయనకు చెప్పారు. జర్నలిస్టులు నిరంతరం పని ఒత్తిడిలో ఉంటారు కాబట్టి వారికి టెస్టులు అవసరాన్ని కలెక్టర్ తెలిపారు. గతంలో మాదిరిగానే మెడికల్ టెస్టులు చేయడానికి సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ డాల్ఫిన్ డయాగ్నసిస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.సురేష్ తో ఫోన్ లో మాట్లాడారు. ఆయన సానుకూలత వ్యక్తం చేశారు. దీంతో త్వరలోనే మిగిలిన జర్నలిస్టులకు మెడికల్ టెస్టులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు .అదే విధంగా జర్నలిస్టుల పిల్లలకు గతంలో ప్రైవేట్ స్కూళ్లలో 50శాతం ఫీజు రాయితీ కల్పించేవారని ఈ ఏడాది కొన్ని పాఠశాలల యాజమాన్యాలు స్పందించడం లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఎవరెవరికి ఫీజు రాయితీ అవసరమో వారి వివరాలతో కూడిన జాబితాను రెండు రోజుల్లో తనకు అందజేయాలని తెలిపారు. యాజమాన్యాలతో మాట్లాడి 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్ ఎన్ ఏ) అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె చంద్రమోహన్ , జాప్ ప్రధాన కార్యదర్శి కీర్తనరావు, ఎల్ ఎన్ ఏ ప్రతినిధులు బి ఏ నాయుడు, ఎం, శ్రీహరి, కె . సంతోష్ కుమార్, ఇస్మానియల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సహకారం అందిస్తున్న కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.

క్రికెట్ విజేతలకు 9న బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర - అనందపురం : మండలం లో తర్లువాడ గ్రామ పంచా యతీలో కీర్తిశేషులు మజ్జి అప్పారావు జ్ఞాప కార్థంగా ఎంవిఆర్ బ్రదర్స్ అండ్ సన్స్ మండల ఎంపీపీ డాక్టర్ శారద ప్రియాంక ఆధ్వర్యంలో జనవరి 24న వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు. మొత్తం 44 మ్యాచ్లు పాల్గొనగా ఫైనల్ లో గెలిచిన జట్లకు ప్రధమ25 వేలు, ద్వితీయ15 వేలు నగదు బహుమతిని ఈనెల 9 వ తారీఖున ఎంపీపీ శారద ప్రియాంక చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు.

విస్తరణ దిశగా స్పైస్ మనీ కార్యకలాపాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశంలోని అగ్రగామి గ్రామీణ ఫిన్‌టెక్, స్పైస్ మనీ (డిజీ స్పేస్ టెక్నాలజీస్ యొక్క అనుబంధ సంస్థ), భారత్ బ్యాంకుల పనితీరు విధానాన్ని విప్లవాత్మకంగా మారుస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో స్పైస్ మనీ గ్యారెంటీ డ్రైవ్‌తో ప్రతిష్టాత్మక ప్రయాణాన్ని ప్రారంభించనుంది. ఈ వ్యూహాత్మక కార్యక్రమం భాగస్వామ్యాలను బలోపేతం చేయడం మరియు 21 నగరాల్లో పంపిణీదారులను నిమగ్నం చేయడం, దాని నానోప్రెన్యూర్ కమ్యూనిటీ కోసం మరింతగా పరస్పరం అను సంధానించబడిన పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. గత సంవత్సర కాలంలో, స్పైస్ మనీ తన అధికారి నెట్‌వర్క్ యొక్క డైనమిక్ విస్తరణ ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లో 2290 కోట్ల స్థూల లావాదేవీ విలువ ని చూసింది. నానో ప్రెన్యూర్‌లతో కూడిన నెట్‌వర్క్ 2022 నుండి 2023 వరకు ఆకట్టుకునే విధంగా 9 శాతం పెరిగింది, మొత్తం 1.9 కోట్ల లావాదేవీలను సులభతరం చేసింది మరియు ఆర్థిక సౌలభ్యాన్ని పెంపొందించడంలో స్పైస్ మనీ కీలక పాత్రను ప్రదర్శిస్తోంది.

రా.. కదిలి రా కార్యక్రమానికి తరిలివెల్లిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర - దేవరాపల్లి : దేవరాపల్లి మండలం నుంచి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు అంతా కలిసి కె.కోటపాడు మండల గొండుపాలెంలో సోమవారం జరిగిన రా కదిలి రా, కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ కార్యక్రమానికి ప్రియ తమ నేత అయిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రావడంతో దేవరాపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో భారి వాహనాల్లో తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ మహా సభలో పాల్గొన్నారు.

రంపచోడవరం తహసీల్దార్‌గా కృష్ణ కుమారి

విశాలాంధ్ర - రంప చోడవరం : రంపచోడవరం నూతన తహసీల్దార్ గా ఏ. కృష్ణ కుమారి సోమవారం పదవీ భాద్యతలు చేపట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా చింతల పూడి తహసీల్దార్ గా పనిచేస్తూ ఎన్నికల బదిలీలో భాగంగా రంపచోడవరం తహసీల్దార్ గా బదిలీపై రావటం జరిగిందన్నారు. ఈ మండలానికి సంభందించి రెవిన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవటం జరుగుతున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ బి రాజు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎమ్ విగ్నేష్ సీనియర్ అసిస్టెంట్ ఎన్ చెల్లాయమ్మ తదితరులు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.

మారేడుమిల్లి తహశీల్దార్‌గా వెంకట రమణారావు

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మారేడుమిల్లి మండల నూతన తహసీల్దార్ గా అల్లాడి వెంకట రమణారావు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నుంచి ఎన్నికల నిమిత్తం సాధారణ బదిలీ పై వచ్చారు. ఆయనకు డిప్యూటీ తహసీల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

సమస్యలపై చంద్రబాబుకు వినతిపత్రం అందజేసిన రాయపురెడ్డి కృష్ణ

విశాలాంధ్ర - వి.మాడుగుల : రా కదలిరా సభలో మాడుగుల నియోజక వర్గంలో ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జనసేన పార్టీ మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాయపురెడ్డి కృష్ణ చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే నాలుగు మండలాల్లో ఉన్న రిజర్వాయర్లు ఏ విధంగా శిధిలావస్థలో ఉన్నాయో వివరించారు. అదే విధంగా లైసెన్స్ సర్వేయర్లు వ్యవస్థ నిర్వీర్యం గురించి 3వేల కుటుంబాలు ఏ విధంగా బాధపడుతున్నాయో, జీవో నెంబర్లతో సైతం వినతిపత్రంను అందజేశారు.

రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - పెందుర్తి : జీవించి 95 వ వార్డు సుజాతనగర్ రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డీజీఎం రమ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో నవీన విధానము పురాతన విలువలు అనే ధోరణితో విలువైన విద్య ను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు లో సృజనాత్మక శక్తి వెలికి తీసి విధంగా దేశ వ్యాప్తంగా ఉన్న రవీంద్రభారతి విద్యాసంస్థల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన పలు రకాల బొమ్మలు, కళాఖండాలు పలువురుని ఆకర్షించాయి. దీనిలో భాగంగా ప్రిన్సిపల్ స్వరూప రాణి వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంగ్లాండ్‌తో రెండో టెస్టులో భారత్ ఘన విజయం

విశాలాంధ్ర - పీఎంపాలేం : ఇంగ్లాండ్ తో రెండో టెస్టు మ్యాచ్ లో భారత్ ఘన విజయం సాధించింది. విశాఖపట్నంలో ఏసీఏ - వీడీసీఏ పీఎం పాలెం లో గల స్టేడియంలో ప్రతిసారి టీమిండియా కు విజయాలే దక్కుతున్నాయి. ఇంగ్లాండ్ తో రెండవ టెస్టు మ్యాచ్ విజయంపై క్రీడాభిమానుల ఆనందానికి అవదులుల్లేకుండా పోయాయి. స్టేడియం ఒక్కసారిగా కేరింతలతో మారుమ్రోగిపోయింది. తొలి టెస్టులో విజయానికి కాస్త చేరువగా వచ్చిన టీమ్ ఇండియా ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఈసారి ఇంగ్లాండ్ నుంచి ప్రతిఘటన ఎదురైనప్పటికీ కీలక సమయాల్లో వికెట్లు తీసిన భారత్ గెలిచి ఐదు టెస్టుల సిరీస్లో 1-1తో సమంగా నిలిచింది. విశాఖపట్నం వేదికగా జరిగిన మ్యాచ్ లో ఇంగ్లాండ్ ను భారత్ 106 పరుగుల తేడాతో చిత్తు చేసింది. భారత్ నిర్దేశించిన 399 పరుగుల లక్ష్య ఛేదనలో నాలుగో రోజు రెండో సెషన్ లోపే ఇంగ్లాండ్ 292 పరుగులకు ఆలౌటైంది. జాక్ క్రాలే (73) హాఫ్ సెంచరీ సాధించాడు. జస్ప్రీత్ బుమ్రా (3/46), రవిచంద్రన్ అశ్విన్ (3/72) అద్భుత బౌలింగ్తో ప్రత్యర్థిని కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు. రెండు ఇన్నింగ్స్ ల్లోనూ కలిపి 9 వికెట్లు తీసిన బుమ్రాకే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. మూడో టెస్టు మ్యాచ్ ఫిబ్రవరి 15 నుంచి రాజ్కోట్ వేదికగా ప్రారంభం కానుంది. ఓవర్ నైట్ 67/1 స్కోరుతో లక్ష్య ఛేదనను కొనసాగించిన ఇంగ్లాండ్ కు తొలి సెషన్లోనే భారీ ఎదురుదెబ్బ తగిలింది. సోమవారం ఆరంభంలో భారత బౌలర్లను కాస్త ఇబ్బంది పెట్టిన ఇంగ్లాండ్ బ్యాటర్లు , కీలక సమయంలో వికెట్లను సమర్పించారు. మరీ ముఖ్యంగా అశ్విన్ కట్టుదిట్టమైన బౌలింగ్ విజృంభించాడు. రెహాన్ (23)ను ఎల్బీ చేసిన అక్షర్ పటేల్ వికెట్ల పతనానికి తెరదీశాడు. కీలకమైన ఓలీ పోప్ (23), జో రూట్ (16)ను అశ్విన్ ఔట్ చేశాడు. పోప్ ఇచ్చిన క్యాచ్ను స్లిప్లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతంగా ఒడిసిపట్టాడు. లంచ్ బ్రేక్కు కాస్త ముందు బెయిర్ స్టో (26)ను బుమ్రా, జాకె క్రాలేను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయడంతో ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్ కథ ముగిసింది. డీఆర్ఎస్కు వెళ్లినా బ్యాటర్లకు అనుకూలంగా ఫలితం రాలేదు. ఇంగ్లాండ్ 43 ఓవర్లకు 194/6 స్కోరుతో ఉండగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ క్రీజ్లోకి వచ్చాడు. బెన్ ఫోక్స్ తో కలిసి దాదాపు పది ఓవర్లపాటు వికెట్ ఇవ్వకుండా భారత బౌలింగ్ను అడ్డుకున్నాడు. అయితే, అనవసర పరుగుకు యత్నించిన బెన్ స్టోక్స్ (11) శ్రేయస్ అయ్యర్ డైరెక్ట్ హిట్ తో రనౌట్ చేశాడు. చివర్లో ఫోక్స్ (36), హార్ట్లీ (36) కాసేపు పోరాడినా ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగారు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్ ను అర్ధశతక (55) భాగస్వామ్యం నిర్మించారు. దీంతో టీమ్ ఇండియా శిబిరంలో ఆందోళన రేగింది. చివరికి వీరి జోడీని బుమ్రా విడగొట్టాడు. స్లో బంతిని సంధించి రిటర్న్ క్యాచ్ లో ఫోక్సు పెవిలియన్ కు పంపాడు. ఆఖరి రెండు వికెట్ల ముకేశ్, బుమ్రా తీసి ఇంగ్లాండ్ కథ ముగించారు. భారత బౌలర్లు అశ్విన్ 3, బుమ్రా 3, కుల్దీప్, అక్షర్ పటేల్, ముకేశ్ కుమార్ తలో వికెట్ పడగొట్టారు.

తక్షణం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

సంతకాల సేకరణలో జై భారత్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర - పీయం పాలెం : విశాఖ మధురవాడ చంద్రం పాలెం హైస్కూల్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంతకాల సేకరణ చేసిన జై భారత్ పార్టీ అధ్యక్షుడు జె.డి లక్ష్మి నారాయణకు విద్యార్థులు, స్థానిక ప్రజలు స్వాగతం పలికారు. మధురవాడ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు అధికమైన నేపథ్యంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వేగవంతంగా నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా విశ్రాంత సిబిఐ జెడి లక్ష్మి నారాయణ మీడియాతో మాట్లాడుతూ చంద్రం పాలెం హై హైస్కూల్లో 3500 మంది విద్యార్థులకు రోడ్డు దాటడానికి ఇబ్బంది కలుగుతుందని త్వరగా బ్రిడ్జి నిర్మాణం చెపట్టాలన్నారు. 60 రోజుల్లో నిర్మాణం అన్నారు, నెల అవుతున్న శంకుస్థాపన కె పరిమితం అయ్యారని, సంతకాల సేకరణ తో జివిఎంసి కి కార్పొరేటర్ ని అడుగుతాం అన్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక్క మెనిఫెస్టును విడదల చేస్తాం అని, ప్రతి నియోజకవర్గానికి రూ.100 కోట్లు నిధలు ఇస్తామని 5 సంవత్సరాలకి 500 కోట్లు తో నియోజకవర్గాల అభివృద్ధి తమ పార్టీ ద్వారానే జరుగుతుందన్నారు. నిధులను ఎంఎల్ఏ కి ఎటువంటి సంబంధం లేకుండా ప్రజా కమిటీల ద్వారా వాటి ఖర్చు చేస్తాం అని, జై భారత్ కమిటీ అధికారం లోకి వస్తే 2029 లో ప్రచారం లో ఎటువంటి ప్రచారం కాని పోస్టర్స్ సభలను ఏర్పాటు చేయం అన్నారు. గతం లో మాకు 25 సీట్లు ఇస్తే మెడలు వంచుతాం ప్రత్యేక హెూదా కోసం పోరాటం చేస్తామన్న వైసీపీ నేడు నోరు మెదపడం లేదన్నారు. బడ్జెట్ సమవేశం లో బిల్ పాస్ కాకున్న చూడాలని, ప్రత్యేక హెూదా ఇస్తేనే మద్దతిస్తామని పార్లమెంట్లో వైసిపి ఎంపీలు తెలియజేయాలన్నారు. ఈ సారి ఎన్నికల్లోలో పార్టీ కామన్ సింబల్ లేకున్న ఈవిఎం పైన అభ్యర్థి ఫోటో ఉంటుందన్నారు.

వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి : పాడేరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర - జీకేవీధి : వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని పాడేరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త విశ్వేశ్వర రాజు కోరారు. సోమవారం మండలంలోని పెదవలస, లక్కవరంపేట, దేవరాపల్లి పంచాయతీల్లో పర్యటించారు. ఈ మూడు పంచాయతీల్లో ఉండే వైసీపీ నాయకులు సర్పంచులు, ఎంపిటిసిలు, వైస్ ఎంపిపి, గృహసారధులు, కన్వీనర్లు, వార్డు మెంబర్లను కలుస్తూ ఈసారి ఎమ్మెల్యేను తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు ఈసారి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానన్నారు. గతంలో నాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోయినా పార్టీ నా యొక్క కష్టాన్ని గుర్తించి ఎస్టీ కమిషనర్ మెంబర్‌గా అవకాశం ఇచ్చిందన్నారు. తమి జి.మాడుగుల మండలమైన తన సతీమణి జికేవీధి మండలంలో జెడ్పీటీసీగా అవకాశం ఇచ్చారన్నారు. కావున మండలంలోని అందరూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ చప్పగెడ్డ ఆనంద రావు, మండల అధ్యక్షుడు టబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్ల పోరం అధ్యక్షుడు కుందరి రామకృష్ణ, మండల కన్వీనర్ పోతరాజు కృష్ణమూర్తి, వైసీపీ జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, కంకిపాటి శ్రీరాములు, కంకిపాటి రామారావు మచ్చల మత్సరాజు, కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ (సర్పంచ్), సాగిన చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

2024 బీజేపీ గెలుపే లక్ష్యం : మాజీ ఎమ్మెల్సీ వీఎన్ మాధవ్

విశాలాంధ్ర - అనంతగిరి : 2024 లో అరకు అసెంబ్లీ మరియు పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పని చెయ్యాలని బీజేపీ మాజీ ఏం. ఎల్. సీపీ.వీ.ఎన్ మాధవ్ అన్నారు, సోమవారం హుకుంపేట మండలం లో నిర్వహించిన అరకు అసెంబ్లీ క్లస్టర్ సమావేశం లో ముఖ్య అతిదిగా ఆయన పాల్గొన్నారు, బీజేపీ అరకు అసెంబ్లీ బిసాయి ధర్మ రాజు అసెంబ్లీ కో కన్వీనర్ శెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశం లో నాయకులు కార్యకర్తల కు దిసా నిర్దేశం చేశారు, టీడీపీ వైసీపీ పాలన లో గిరిజన ప్రాంతం లో జరిగిన అభివృద్ధి ఏమి లేదన్నారు, అప్పుడు,ఇప్పుడు బీజేపీ కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులతోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి జరిగిందనీ అన్నారు, ఓటమి భయం తోనే వైసీపీ పార్టీ అభ్యర్థులను మార్చిందన్నారు,దీని వళ్లే వైసీపీ ఓటమి నీ ఒప్పు కున్నట్లయిందన్నారు,కాబట్టి అరకు అసెంబ్లీ ప్రజలందరూ బీజేపీ వైపే మొగ్గు చూపిస్తున్నారని పేర్కొన్నారు, అరకు యువత ప్రజలు అందరూ బీజేపీకి మద్దత్తు గా ఉన్నారని అన్నారు, కేంద్రంలో మరోసారి, ఆంధ్రలో ఒక్క సారి బీజేపీ నీ గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు,ఈ సందర్భంగా ముంచంగి పుట్టు, డుంబ్రి గూడా మండలాలకు చెందిన పలువురు బీజేపీ పార్టీ లోకి చేరారు,ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు, అరకు పార్లమెంట్ కన్వీనర్ బీ.వీ భారతి,గిరిజన మోర్చా మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంత కుమారి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ జిల్లా కార్యదర్శి చిన్నతల్లి,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి,గిరిజన మోర్చా సోషల్ మీడియా కో కన్వీనర్ నందోలి శివ కృష్ణ, పలు మండలాల అధ్యక్షులు, జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దలో నాణ్యతా లోపాలు...

కాలం చెల్లిన గుడ్లు.. చిక్కీలు పంపిణీ

విశాలాంధ్ర - రంపచోడవరం : పాఠశాల విద్యార్థులు కోసం గోరుముద్ద పథకంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మధ్యాహ్న భోజన పథకం లో నాణ్యతా లోపాలు వెలుగు చూస్తున్నాయి. రంపచోడవరం డివిజన్ లో చిన్నారులకు సరఫరా చేస్తున్న గుడ్లు కాలంచెల్లి కంపు కొడుతుంటే చిక్కీలు నాణ్యతా లోపాలతో కాలం చెల్లినవి సరఫరా చేస్తున్నారు. అక్కడక్కడా ప్రధానోపాధ్యాయులు తిరస్కరిస్తున్న కాంట్రాక్టర్ కు విద్యాశాఖ అధికారులు అండదండలు ఉన్నట్టు తెలుస్తుంది. రంపచోడవరం డివిజన్ లో సుమారు 2790 వరకు వివిధ యాజమాన్యాల కింద పాఠశాల లు పనిచేస్తున్నాయి.మరో పక్క మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం కొరత వెంటాడుతుంది. ఇటీవల కొన్ని పాఠశాల లో పథకం పడకేసింది. పర్యవేక్షణ లోపం చిన్నారులకు శాపం గా పరిణమిస్తుంది. విద్యాశాఖలో రోజు వారీ యాప్స్ తో సతమతమయ్యే ఉపాధ్యాయులు కు మధ్యాహ్న భోజన పథకం కొత్త తలపోటులను తెచ్చి పెడుతుందని అక్కడక్కడా ఉపాధ్యాయులు వాపోతున్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

భారత్ విజయానికి అదృష్ట వేదిక వైజాగ్ స్టేడియం

పిచ్ ఫర్ఫెక్ట్‌పై బీసీసీఐ అధికారులతో పాటు భారత్, ఇంగ్లాండ్ క్రికెటర్ల ప్రశంసలు

వైజాగ్‌లో మున్ముందు అనేక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఇచ్చేందుకు బీసీసీఐ అధికారుల సుముఖత

విశాలాంధ్ర - పీఎం పాలెం (విశాఖ) : భారత్ విజయానికి వైజాగ్ క్రికెట్ స్టేడియం అదృష్ట వేదికగా మారిందనే సెంటిమెంట్ ప్రేక్షకుల్లో ప్రతిధ్వనించిందని ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. వైజాగ్‌లోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ - వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 2వ తేదీ నుంచి భారత్ - ఇంగ్లాండ్ మధ్య జరిగిన రెండో టెస్టు మ్యాచ్ విజయం సాధించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైజాగ్ స్టేడియంలో 2016 నవంబర్‌లో భారత్ - ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్టు మ్యాచ్, అదేవిధంగా 2019 అక్టోబర్‌లో భారత్ - దక్షిణ ఆఫ్రికా మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌లోనూ, ఈ నెల 2వ తేదీ నుంచి భారత్ - ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌లోనూ భారత్ విజయం సాధించిందని అన్నారు. వైజాగ్ స్టేడియంలో పిచ్ పర్ఫెక్ట్ పట్ల ఇంగ్లాండ్ జట్టుతో పాటు బీసీసీఐ అధికారులు, భారత జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు ప్రపంచంలోని ప్రముఖ వ్యక్తులు ప్రశంసించినట్లు తెలిపారు. ప్రపంచ స్థాయి క్రికెట్ వేదికగా స్టేడియంలో అన్ని రకాల వసతులు ఉన్నందున రాబోయే రోజుల్లో అనేక అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వడానికి బీసీసీఐ అధికారులు సుముఖత వ్యక్తం చేశారన్నారు. ప్రపంచ స్థాయి హెూదాకు పేరుగాంచిన వైజాగ్ నగరంలో టెస్ట్ మ్యాచ్‌ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు గాంచిందన్నారు. ఆతిథ్యం, ఏర్పాట్లపై ఇంగ్లాండ్‌కు చెందిన పలువురు పర్యాటకులు, క్రీడాభిమానులు ప్రశంసించారని తెలిపారు.

భారీగా తరలివచ్చిన విద్యార్థులు..

ఉచిత ప్రవేశం కల్పించడంతో మ్యాచ్‌ను తిలకించేందుకు విద్యార్థులు భారీ ఎత్తున తరలివచ్చారని ఆయన వెల్లడించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా మ్యాచ్‌ను తిలకించేందుకు 2వ తేదీన 15,000 మంది ప్రేక్షకులు రాగా ఇందులో 3,000 మంది విద్యార్థులు, 3వ తేదీన 14,500 మంది ప్రేక్షకులు రాగా వీరిలో 5,000 మంది విద్యార్థులు, 4వ తేదీ 19,000 మంది ప్రేక్షకులు రాగా వీరిలో 7,000 మంది విద్యార్థులు, 5వ తేదీన 17,000 మంది విద్యార్థులు రాగా వీరిలో 7,000 మంది విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించినట్లు వెల్లడించారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శరత్ చంద్ర రెడ్డి నాయకత్వంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అనేక సంస్కరణలను అమలు చేసింది, ఇది మ్యాచ్ యొక్క అద్భుతమైన విజయానికి దోహదపడిందిని ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి అన్నారు. మ్యాచ్ విజయవంతం కావడానికి జిల్లా కలెక్టర్, విశాఖ నగరపాలక సంస్థ అధికారులు, పోలీసు కమిషనర్, డీసీపీ, ఏసీపీ సిబ్బంది కృషి ఎంతో ఉందని ఆయన వారిని అభినందించారు.